09-06-2005

ఆర్‌బిఐ/2004-05/490

డిబిఓడి/నెం.లీగ్.బిసి.95/09.07.005/2004-05

అన్ని వాణిజ్య బ్యాంకుల ఛైర్మన్/సిఇఓలకు

(ఆర్ఆర్‌బిలను మినహాయించి)

ఆర్యా,

**చనిపోయినవారి డిపాజిట్లు క్లెయిమ్‌ల పరిష్కారం-విధాన సులభీకరణ**

3-11-2003న ఆర్‌బిఐ వారి విధాన మధ్యంతర సమీక్షలో ప్రకటించిన దానికి అనుగుణంగా ప్రజాసేవల విధాన, ఆచరణ ఆడిట్‌సంఘాన్ని **(ప్రసేవిఆఆస/సిపిపిఎపిఎస్)** ఆర్‌బిఐ స్థాపించి సామాన్యులకు ప్రజాసేవల నాణ్యతను మెరుగుపరిచే సంకల్పం చేసింది. సదరు కమిటీ బ్యాంకింగ్ కార్యకలాపాలు, వ్యక్తుల సంబంధించి (డిపాజిట్ ఖాతాలు, ఇతర వసతులు) (వ్యాపారేతరం) అన్న శీర్షికన తన మూడో నివేదికలో బ్యాంకులు అనుసరిస్తున్న పీడన పద్ధతులు ప్రత్యేకించి మృతుల డిపాజిట్ల విషయంలో వారి కుటుంబ సభ్యులు పడుతున్న వేదన ప్రస్తావించింది. మృతుల డిపాజిట్ల విషయంలో బ్యాంకులకు మా సర్క్యులర్‌లు డిబిఓడి.బిసి.148/09.07.007/99-2000 తేదీ 14-3-2000 మరియు బిసి.56/09.07.007/ 2000-01 తేదీ 06-12-2000 జారీచేయడం జరిగింది. ప్రస్తుతం **ప్రసేవిఆఆస/సిపిపిఎపిఎస్**ల ప్రతిపాదనల మేరకు దిగువ సూచనలను పాత సూచనల స్థానే అధిగమింప చేస్తూ జారీ చేస్తున్నాం. దీనిద్వారా మృతుల డిపాజిట్ల విషయంలో ఇబ్బందులు లేని, వేగవంతమైన క్లెయిమ్‌ల పరిష్కారాలు జరగాలి.

**2. డిపాజిట్ ఖాతాలో బ్యాలెన్సు అందుబాటు**

**ఎ) జీవించి ఉన్నవారి/ నామినీల క్లాజుతో ఉన్న ఖాతాలు**

2.1 డిపాజిటర్, నామినేషన్ సౌకర్యం ఉపయోగించుకొని అర్హ మైన నామినేషన్ సూచిస్తే లేదా జీవించి ఉన్నవారు లావాదేవీలు నెరిపే నియమంతో ఖాతా తెరిస్తే (జీవించి ఉన్నవారు లేదా ఇద్దరిలో ఒకరు లేదా ఎవరైనా ఒకరు లేదా జీవించి ఉన్నవారు లేదా మొదటివారు లేదా జీవించి ఉన్న వారు లేదా తరవాతి వారు లేదా జీవించి ఉన్నవారు) బ్యాలెన్సు చెల్లింపును బ్యాంకు బాధ్యత సూచించే విలువగల డిస్చార్జిని సమర్పించినపుడు జీవించి ఉన్నవారికి/ డిపాజిట్ మృతుల నామినీకి చేయాల్సి ఉంటుంది.

(ఎ) నామినీల/ జీవించి ఉన్నవారి గుర్తింపు నిర్ధారణలో తగిన జాగ్రత్తలు, పాటించాలి. ఖాతాదారు మృతిని తగిన పత్రాధార సాక్ష్యాలతో ధృవీకరించుకోవాలి.

(బి) మృతుల ఖాతా చెల్లింపుకు సంబంధించి బ్యాంకును నిరోధించే సాధికార న్యాయస్థాన ఉత్తర్వులేవీ లేవని నిర్ధారించుకోవాలి.

(సి) దివంగత డిపాజిటర్ తరపున చట్టపరమైన వారసులకు ట్రస్టీగా బ్యాంకు చెల్లింపును జరుపుతోందని జీవించి ఉన్నవారికి/ నామినీలకు స్పష్టం చేయాలి. అంటే - చెల్లింపు జరిపిన నామినీలకు, జీవించి ఉన్నవారికి వ్యతిరేకంగా ఏ వ్యక్తి యొక్క హక్కు లేదా క్లెయిమ్ గురించి సదరు చెల్లింపు ఏ ప్రభావం చూపదు.

2.2. జీవించి ఉన్నవారికి / నామినీలకు ముందు చెప్పిన నియమాలకు అనుగుణంగా చెల్లింపు జరుపుతోంది కాబట్టి బ్యాంకులు తమ బాధ్యతల నుండి విముక్తి పొందినట్లే. కాబట్టి చట్టపర ప్రాతినిధ్యం కోరడం అవసరం లేనిది. ఇది జీవించి ఉన్నవారికి / నామినీలకు ఇబ్బంది కలిగించేది మాత్రమే. దానివల్ల తీవ్ర పర్యవేక్షక అనామోదస్థితి ఏర్పడుతుంది. అటువంటప్పుడు జీవించి ఉన్నవారికి /మృతుల నామినీలకు చెల్లింపు జరిపేటప్పుడు వారసత్వ ధ్రువపత్రం, పరిపాలక పత్రం లేదా ప్రొబేట్ లేదా పూచీపత్రం లేదా హామీని కోరడం జీవించి ఉన్నవారి నుంచి / నామినీ నుంచి మృతుల ఖాతాలో జమ మొత్తం ఎంత ఉన్నాసరే మానుకోవాలి.

**(బి) జీవించి ఉన్నవారి / నామినీ షరతులు లేని ఖాతాలు**

2.3 మృతుల డిపాజిట్ల విషయంలో ఎటువంటి నామినీలు లేకపోయినా లేదా జీవించి ఉన్నవారు లేదా ఇద్దరిలో ఒకరు కాని ఖాతాల విషయంలో (ఒక్కరు లేదా సంయుక్తంగా కార్యకలాపాలుండే ఖాతాలు) బ్యాంకులు డిపాజిట్‌దార్ల చట్టపరమైన వారసులకు చెల్లింపును సులభమైన విధానంలో చేసి సామాన్య ప్రజలకు కష్టం కలగకుండా చేయవలెను. ఈ సందర్భంలో సంకట యాజమాన్య విధానాలను దృష్టిలో ఉంచుకొని, మృతుల ఖాతాలకు సంబంధించిన క్లెయిములను ఇండెమ్నిటీ మినహా ఏ ఇతర పత్రం లేకుండా వారసులకు చెల్లించడానికి కనీస హద్దును పరిమితిగా నిర్ధారించవలెను.

**3. టర్మ్ డిపాజిట్ ఖాతాల పరిపక్వ పూర్వ మూసివేత**

టర్మ్ డిపాజిట్ల ఖాతా తెరిచే ఫార్మ్‌లోనే మరణిస్తే పరిపక్వ పూర్వ మూసివేతను టర్మ్ డిపాజిట్లకు అంగీకరిస్తామని తెలపవచ్చు. ఎంతమేరకు అంగీకరిస్తారో కూడా తెలపవచ్చు. ఇటువంటి మూసివేతకు ఎటువంటి అపరాధ రుసుము ఉండదు.

**4. మృతుల ఖాతాలోకి రాబోయే జమలు (పైప్ లైన్ ఫ్లోస్)**

మృతుల డిపాజిట్ ఖాతాలకు సంబంధించిన జీవించి ఉన్నవారి/ నామినీలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు బ్యాంకులు నామినీల నుంచి / జీవించి ఉన్న వారినుంచి మృతుల

ఖాతాలోకి రాబోయే జమల గురించి సముచిత ఒప్పందం / అధికృతిని పొందాలి. ఈ విషయంలో బ్యాంకులు కింద సూచించిన రెండు మార్గాలలో ఒకదాన్ని అనుసరించవచ్చు.

- జీవించి ఉన్నవారు/మృతుల నామినీలతో అధీకృతమై బ్యాంకువారు "చనిపోయినవారి పేరుతో ఒక ఎస్టేట్ ఖాతా"ను తెరిచి మృతుల పేరిట రాబోయె మొత్తాలను అందులో జమ చేయాలి. అయితే సదరు ఖాతా నుంచి ఎటువంటి చెల్లింపులు జరగకూడదు. **లేదా**
- జీవించి ఉన్నవారు లేదా నామినీలనుంచి అధికృతిపొంది బ్యాంకు, చెల్లింపుదారుకే 'ఖాతాదారు మృతిచెందాడు' అని తెలిపి ఆ ఖాతాకు వచ్చిన మొత్తాలను వాపస్ చేస్తుంది. ఈ విషయం జీవించి ఉన్నవారికి/నామినీలకు తెలుపుతుంది. అప్పుడు వారు చెల్లింపుదారును కలిసి చెల్లింపును వారి పేరిట నెగోషియెబుల్ ఇన్‌స్ట్రుమెంట్ ద్వారా కాని/ఇ.సి.యస్ ద్వారా కాని పొందుతారు.

**5. సేఫ్ డిపాజిట్ లాకర్ల / భద్రతలో ఉంచిన వస్తువుల అందుబాటు**

మృతులకు చెందిన సేఫ్ డిపాజిట్ లాకర్లలోని/బ్యాంక్ భద్రతలో ఉంచిన వస్తువుల అందుబాటు విషయంలో నామినేషన్ చేసి ఉంటే నామినీలకు, జీవించిన ఉన్నవారి నియమం వర్తిస్తే అట్టివారికి, డిపాజిట్ ఖాతాలకు సంబంధించి పైన చెప్పిన విధానాలను యథాతథంగా వర్తింపచేయాలి. ఈ విషయంలో సవివరమైన మార్గదర్శకాలను జారీ చేస్తారు.

**6. క్లెయిమ్‌ల పరిష్కారానికి కాలపరిమతి**

బ్యాంకులు, మృతుల డిపాజిట్లను, మరణ ధృవీకరణ పత్రం పొంది, క్లెయిమ్‌దారుల గుర్తింపు విషయంలో సంతృప్తి చెంది, క్లెయిమ్ స్వీకరించిన 15 రోజులలో జీవించి ఉన్నవారికి /నామినీలకు చెల్లించాలి. మృతిచెందిన డిపాజిటర్లు/లాకర్ కిరాయిదారు/బ్యాంకు భద్రతలో వస్తువులు ఉంచిన వారి ఖాతాలకు సంబంధించి బ్యాంకులు స్వీకరించిన క్లెయిమ్‌లను మరియు నిర్ణీత వ్యవధి దాటి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌ల వివరాలను, కారణాలతో సహా ఎప్పటికప్పుడు, నిర్ణీత వ్యవధులలో వారి వారి బోర్డులకు తెలియచేయాలి.

**7. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 లోని సదుపాయాలు.**

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 లోని సెక్షన్లు 45 జడ్ఎ నుంచి 45 జడ్ఎఫ్ దాకా మరియు బ్యాంకింగ్ కంపెనీల (నామినేషన్) నియమావళి-1985 లను జాగ్రత్తగా గమనించాలి.

**8. కార్యకలాప విధానాల / పద్ధతుల సులభీకరణ**

చట్టపరమైన అంశాలను, పైన పేర్కొన్న ఆదేశాలను మరియు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ **(ఐబిఎ)** రూపొందించబోయే నమూనా కార్యకలాప పద్ధతిని పరిగణలోకి తీసుకొని, మృతిచెందిన డిపాజిటర్లు, లాకర్ కిరాయిదారులు, బ్యాంకు భద్రతలో వస్తువులు

ఉంచినవారికి సంబంధించిన క్లెయిముల పరిష్కారంలో ప్రస్తుతం ఉన్న విధానాలను మరియు పద్ధతులను ఆయా బోర్డుల ఆమోదంతో సులభతరం చేయడం కోసం సమగ్రమైన సమీక్ష చేపట్టాలని బ్యాంకులకు సలహా ఇవ్వడమైనది.

**9. వినియోగదారులకు మార్గదర్శకత్వం మరియు ప్రచారం**

డిపాజిట్‌దార్లకు నామినేషన్ సదుపాయం, జీవించి ఉన్నవారి నియమం వల్ల కలిగే ప్రయోజనాలను విస్తృతంగా ప్రచారం చేయాలి. ఒకవేళ ఒకరు మరణిస్తే సంయుక్త డిపాజిట్ దార్లలో వేరొకరికి యథాతథంగా రాదని ఖాతాలో జీవించి ఉన్నవారు అన్న నియమం ఉండాలని బ్యాంకులు ప్రచారం చేయాలి.

10. మృతుల డిపాజిట్లకు చెందిన జీవించి ఉన్నవారు/నామినీలకు అందించే సేవల నాణ్యతలో మెరుగుదలకు పై ఉత్తర్వులు చాలా కీలకమైనవని బ్యాంకులు గమనించాలి.

11. ఈ లేఖ అందినదని తెలపండి.

మీ విధేయుడు

**(ఆనంద్ సిన్హా)**

చీఫ్ జనరల్ మేనేజర్-ఇన్‌చార్జి